# శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి కొత్త శక్తి దాతలతో కలిసి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ కృషి

**- 15 లక్షల విరాళం ప్రకటించిన దాత మయూర్ దాత మయూర్**

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 12, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి పైభాగంలో ఇటీవల నిర్మించిన 50 పడకల కొత్త వార్డులను పరిశీలించి, వాటి వినియోగంపై సమాచారం తీసుకున్నారు. అదేవిధంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇటీవల అందించిన అత్యాధునిక వైద్య పరికరాలు ఎలా ఉపయోగపడతాయో ఆసుపత్రి ఏరియా సూపరింటెండెంట్‌ని అడిగి తెలుసుకున్నారు. రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ "150 పడకల సామర్థ్యంతో జిల్లాలోనే రెండో అతిపెద్ద ఆసుపత్రిగా ఉన్న శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌లో కొన్ని మౌలిక సదుపాయాలు ఇంకా సక్రమంగా లేకపోవడం బాధాకరం. గతంలో దాతల సహకారంతో దాదాపు కోటిన్నర రూపాయల విలువైన పరికరాలను అందజేశాం. ప్రస్తుతం ఎంజిఎం హాస్పిటల్స్ అధినేత మయూర్ ఈ ఆసుపత్రికి 15 లక్షల రూపాయల విరాళం ప్రకటించడం అభినందనీయం" అని అన్నారు. అంతేకాక, దాతలు ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడాలని, రోగులకు అత్యుత్తమ వైద్యసేవలు అందేలా కలసి పని చేయాలని కోరారు.

**ఆసుపత్రికి 15 లక్షల విరాళం ప్రకటించిన దాత మయూర్**

ఈ సందర్భంగా దాత మయూర్ మాట్లాడుతూ "తమ ఆసుపత్రి తరఫున గతంలో కూడా శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి పరికరాలు అందజేశాం. కరోనా సమయంలో అవసరమైన మౌలిక వసతులతో పాటు ప్రాణాపాయ స్థితిలో కీలకమైన మందులను కూడా అందించాం. నేడు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పిలుపుతో 15 లక్షల రూపాయల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నాం," అని పేర్కొన్నారు. తదుపరి రోజుల్లో మరింత సేవలను ప్రభుత్వ ఆసుపత్రికి అందించేందుకు ముందుంటామని తెలిపారు. "ప్రాణం విలువ తెలిసిన వ్యక్తిగా నేను ఎప్పటికప్పుడు శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి నా వంతు సేవలను అందించడానికి సిద్ధంగా ఉంటాను," అని మయూర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కామారెడ్డి ప్రైవేట్ ఆస్పత్రుల్లో అనుమతులు లేకుండా మహిళలకు అబార్షన్లు చేస్తే సీజ్ చేస్తామని జిల్లా వైద్యాధికారి విద్య .హెచ్చరించారు



**డిసెంబర్ 12 గాయత్రి వార్తలు:**

జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో శుక్రవారం గైనకాలజిస్టులు, పీడియాట్రిస్ట్?లు, రేడియాలజిస్టులతో జిల్లాస్థాయి ఎంటీపీ (మెడికల్? టర్మినేషన్? ఆఫ్? ప్రెగ్నెన్సీ) సమీక్ష సమావేశం నిర్వహించారు.

**నిబంధనలకు విరుద్ధంగా..**

ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి విద్య మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఎంటీపీ అమలు, నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. జిల్లా కార్యాలయం నుంచి ప్రత్యేక అనుమతి లేకుండా ఏ ప్రైవేట్ ఆస్పత్రి కూడా ఎంటీపీ ప్రక్రియను నిర్వహించరాదని స్పష్టం చేశారు. అలాంటి పనులు చేస్తే ఆస్పత్రి సీజ్? చేయడమే కాకుండా పర్మినెంట్‌గా మూసివేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం ఎంటీపీల నిర్వహణకు ముందు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని ఆదేశించారు. సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఎమీమ్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి భాధ్యతలు చేపట్టనున్న చెంచయ్య నాయుడు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 12, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ యర్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న రంగినేని చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం శు క్రవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తారన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. చైర్మన్ చెంచయ్య నాయుడు మాట్లాడుతూ "మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మళ్లీ నాకు అప్పగించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను," అని తెలిపారు. గతంలో తాను చైర్మన్‌గా ఉన్న సమయంలో అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా రైతాంగానికి తోడ్పడ్డానని గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా "రైతులకు గిట్టుబాటు ధర, సబ్సిడీ లోన్లు, మార్కెట్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను," అని చెప్పారు. ఈ సందర్భంలో డిసెంబర్ 13న జరిగే వ్యవసాయ మార్కెట్ కమిటీ




చైర్మన్‌గా తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు, కూటమి ప్రభుత్వ కార్యకర్తలు, స్థానిక నాయకులు అందరూ తప్పకుండా హాజరుకావాలంటూ చెంచయ్య నాయుడు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన : ఎమ్మెల్యే జారే





**గాయత్రి వార్తలు:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నేతృత్వం వహించారు. ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ నాయకులు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీలతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే గ్రామపంచాయతీలలో వేగంగా సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ ర్యాలీ చంద్రుగొండ ప్రధాన వీధుల్లో కొనసాగి నాయకులలో నూతన ఉత్సాహాన్ని నింపింది ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# " అటల్ జీ - మోడీ సుపరిపాలన బస్సుయాత్ర " అల్లూరు పట్టణంలో నిర్వహించడం జరిగింది.



**కావలి: గాయత్రి వార్తలు కిషోర్ రిపోర్టర్ దాసరి**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ %ూంచీ% మాధవ్ గారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వంశిధర్ రెడ్డిగారి అధ్యక్షతన ఈ నెల 15 వతేది ఉదయం 10.00గంటలకు నెల్లూరు లోని ముత్తుకూరు గేట్ సెంటర్లో జరగబోవు "అటల్ జి - మోడీ సుపరిపాలన బస్సు యాత్ర " గురించి విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించారు .

ఈ బసయాత్రకు అల్లూరు పట్టణం , అల్లూరు మండలం నుంచి పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్ళనున్నారు. రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం , మరియు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామగ్రామాన చేరవేయడంలో భాగంగా ఈ యాత్ర జరుగుతుంది ఈ కార్యక్రమంలో భాగమైన నాయకులు యువమోర్చాజ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ , యువమోర్చా మాజీ ఉపాధ్యక్షులు కత్తుల కిరణ్ నాయుడు, కిసాన్ మోర్చా మాజీ ఉపాధక్షులు మల్లికార్జున సింగ్ , రాజగోపాల్, వెంకయ్య ,తర పట్టణ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చెత్తే ఆదాయమాయెనే



తడి పొడి చెత్తను సేకరించి సేంద్రియ ఎరువు తయారీలో చందుబట్ల ఆదర్శంగా నిలుస్తోంది. అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సేంద్రియ ఎరువుల తయారీకి గానూ షెడ్లను నిర్మించారు. జిల్లాలో ఎక్కడా అమలుకాకపోయినా... మండలంలోని చందుబట్లలో పక్కాగా అమలు చేస్తున్నారు. నర్సాయిపల్లి రోడ్డులో అయిదేళ్ల కిందట కంపోస్టు షెడ్డును నిర్మించారు. రోజూ క్వింటాళ్ల మేర చెత్త వస్తుండటంతో ఏడాదికి రూ.20వేల వరకూ ఆదాయంతో ఆదర్శంగా నిలుస్తోంది. ఎరువు తయారీ.. తడి చెత్తను షెడ్డులో వేస్తున్నారు. 45 రోజుల నుంచి రెండు నెలల తయారీ సమయంలో ఒక్కోసారి రెండు క్వింటాళ్ల వరకు ఎరువు సిద్ధమవుతోంది. ప్లాస్టిక్ వస్తువులు, సీసాలను ఇతరులకు అమ్మేస్తారు. గతలో తయారు చేసిన చెత్తను అమ్మేవారు. ఇప్పుడు గ్రామ అవసరాలకే ఉపయోగిస్తున్నారు. సీజన్‌లో వనమహోత్సవంలో భాగంగా నర్సరీని పెంచేందుకు ఈ ఎరువును ఉపయోగిస్తున్నారు. పల్లె ప్రకృతి వనంలో ఉన్న చెట్లకు, గ్రామంలో వన మహోత్సవంలో నాటిన మొక్కలకు ఈ ఎరువును ఉపయోగిస్తామని గ్రామ కార్యదర్శి అన్వేష్ తెలిపారు. ఆదాయం మెరుగుపర్చుకునేందుకు యత్నిస్తామన్నారు.

# పాఠశాల విద్యార్థుల కోసం విలువైన పరికరాలు SOS సంస్థ సేవ ప్రశంసనీయం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 12, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**

విద్యార్థుల్లో క్రీడా ప్రావీణ్యం, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో SOS స్వచ్ఛంద సేవా సంస్థ అక్కుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.35 వేల విలువైన క్రీడా పరికరాలు, గ్రీన్ చాక్ బోర్డులను అందజేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పరికరాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "విద్యార్థుల సమగ్రాభివృద్ధికి క్రీడలు అత్యంత కీలకం. ఈ దిశగా %ూూూ%



సంస్థ అందించిన సహాయం అభినందించదగ్గ విషయం " అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాశం రాజు, చెంగల్రాయులు, అంజనీ ప్రసాద్, రమీజా, డా. దేవరాజులు, గోపాలకృష్ణ,

